

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | 12 పేజీలు




## మహాత్మ జ్యోతి రావు పూలేకు ఘన నివాళి

### - జిల్లా కలెక్టర్, అధికారులు హాజరు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఆ మహానీయుడి విగ్రహానికి గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి అందించిన సేవలను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాస్, జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాశ్ కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ్ మనోహర్రావు, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ ఎం రమేశ్, పలువురు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**సూర్య, హుజురాబాద్**

ముస్లింలు పవిత్రంగా జరుపుకునే ఈద్ - ఉల్ - ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో మున్సిపల్ వారు ఏర్పాట్లు చేశారు. కొత్త దుస్తులు ధరించి ముస్లింలు ఈద్గా మైదానానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు రంజాన్ పవిత్రత గురించి, రంజాన్ ఉపవాస వేడుకల ప్రాశస్త్యం గురించి ఉపదేశించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ పూర్వీకుల సమాధి వద్దకు వెళ్లి వారి గురించి స్మరించుకున్నారు. పండుగ సందర్భంగా పలువురు ముస్లింలు నిరుపేదలకు సహాయాన్ని అందించారు. (వివరాలు లోపలి పేజిల్లో)







### కొండగట్టు అంజన్న సాక్షిగా

# అబద్దాలు చెబుతారా?

- మీరు అభివృద్ధి చేసి ఉంటే డిపాజిట్లు రాకుండా ఎందుకు ఓడిస్తారు?
- కరీంనగర్ నుండి పారిపోయి హుస్నాబాద్ ఎందుకు వెళ్లారు?
- మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి సంజయ్ ఫైర్
- బీజేపీ గెలుపు ఎప్పుడో ఖాయమైందని వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు అభ్యర్థే కరువయ్యారని ఎద్దేవా
- ఈనెల 25 న బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొండగట్టు అంజన్న సాక్షిగా 6 గ్యారంటీలను అమలు చేశామని కాంగ్రెస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. గురువారం కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, మండల ఇంఛార్జీలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండగట్టు అంజన్న చాలా పవర్ ఫుల్ అని, ఆయన సన్నిధిలో అబద్దాలాడిన, దొంగ హామీలిచ్చిన కేసీఆర్, ఆయన కుమార్తె కవితకు ఏ గతి పట్టిందో కాంగ్రెస్ నేతలకూ అదే గతి పడుతుందని హెచ్చరించారు. “6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దాలాడుతున్న సదరు కాంగ్రెస్ నేతను (మిగతా 2లో)



### రివర్స్ వచ్చిన

# గ్రామ పంచాయతీ చెక్కులు

### - నిధులు కొరతే కారణమా? - లబోదిబో మంటున్న మాజీ సర్పంచ్‌లు




**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామ పంచాయతీల ద్వారా చెక్కులు కొట్టినారు.. నిధులు వస్తాయని ఆశగా చూస్తున్న తాజా మాజా సర్పంచులకు నిరాశే మిగిలింది. 2022 అక్టోబర్ నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయలేదు. 2023లో ఒకటి, రెండు సార్లు కేంద్ర ప్రభుత్వం నిధులు జమ చేసింది. అప్పటికి అప్పుల పాలైన సర్పంచులు కొద్దో,గొప్పో అయిన నిధులు మంజూరయ్యాయని సంతోషించారు. ముఖ్యంగా శానిటేషన్, డీజిల్, విద్యుత్ సామగ్రి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులకు కేటాయించిన నిధుల కొరకు ఆన్లైన్ ద్వారా చెక్కులు కొట్టడం జరిగింది. ఎమ్మెల్యే ఎన్నికలు వస్తాయని, కోడ్ రాక ముందే ఆగస్టు - సెప్టెంబర్ నెలలో చెక్కులు కొట్టారు. ఇక నిధుల కొరకు ఆన్లైన్ ద్వారా చెక్కులు కొట్టడం జరిగింది. ఇక నిధులు జమ అవుతాయని అని ప్రతిరోజు బ్యాంకులలో బ్యాలెన్స్ చెక్ చేసుకుంటున్నారు. గత ఆర్థిక సంవత్సరం 31 మార్చి తో ముగిసింది. ఈ క్రమంలో చెక్కులు పనికి రాకుండా పోయాయి. దీంతో నిధుల కొరత మూలంగా చెక్కులు ఎస్టీఓ,ఆర్బీఐ లో పాస్ కాకపోవడంతో చెక్కులు రివర్స్ వచ్చాయి. తిరిగి గ్రామ పంచాయతీ అకౌంట్లో (మిగతా 2లో)

# కొండగట్టు అంజన్న సాక్షిగా అబద్దాలు చెబుతారా?

(మొదటి పేజీ తరువాయి)

అడుగుతున్నా..... 1.వంద రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మహిళకు ప్రతినెలా రూ.2500లు ఇస్తామని హామీ ఇచ్చిర్రు కదా... ఎంత మందికి ఇచ్చారు? 2.రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని మాట ఇచ్చిర్రు కదా... ఎంత మందికి ఇచ్చారు? 3. వడ్లకు క్వింటాల్ కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామన్నరు, తాలు, తేమ, తరుగు లేకుండా సర్కారే కొనుగోలు చేస్తుందన్నరు. రైతు కమిషన్ ను ఏర్పాటు చేస్తామన్నరు. సమగ్ర పంటల బీమాను తీసుకొస్తామన్నరు... ఒక్క రైతుకైనా బోనస్ ఇచ్చారా? ఒక్క కౌలు రైతుకైనా రైతు భరోసా సొమ్ము ఇచ్చారా? ఎంతమంది రైతుల వద్ద తాలు, తేమ, తరుగు లేకుండా వడ్లు కొన్నారు? ఎంతమందికి బోనస్ ఇచ్చారు? 3.వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచి వంద రోజుల్లోనే ఇస్తామన్నరు.. ఒక్కరంటే ఒక్కరికైనా 4 వేలు ఇచ్చారా? 4.విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నరు కదా... ఎంతమందికి ఇచ్చారు? 5. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు కదా.. ఒక్క రైతుకైనా మాఫీ చేశారా? 6.ఇల్లులేని పేదలందరికీ రూ.5 లక్షల ఆర్ధిక సాయం చేస్తామని హామీలిచ్చారు కదా... ఎంత మందికి ఇచ్చారు? దమ్ముంటే సదరు కాంగ్రెస్ నేత నా



ప్రశ్నలకు సమాధానం చెప్పాలే"అంటూ సవాల్ విసిరారు. ఈనెల 25 న వేలాది మందితో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్ని సర్వేల్లో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని తేలింది. అదంతా బీజేపీ కార్యకర్తల క్రుషివల్లే. కరీంనగర్ లో మోదీ గాలి వీస్తోంది. విచిత్రమేమిటంటే సర్వేలన్నీ బీజేపీ గెలుస్తుందని చెబుతుంటే... ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి (వినోద్ కుమార్ ను ఉద్దేశించి) 3 లక్షల మెజారిటీతో గెలుస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నరు.. పైగా బీఆర్ఎస్ అభ్యర్థి మంచోడేనట కానీ, ఆ పార్టీ మంచిది కాదని కొత్త ప్రచారానికి తెరలేపారు..నిజంగా సదరు నేత మంచోడైతే... మరి ఆయన ఫొటోతో ఎన్నికల్లోకి వెళతారా? ఆ పార్టీ అధినేత ఫోటోతో ఎన్నికల్లోకి వెళతారా? స్పష్టం చేయాలని కోరారు. ఇగ ఇక్కడున్న కాంగ్రెస్ నేత వాళ్ల సహచరుడైన ముఖ్యమంత్రిని కేసీఆర్ కుక్కల కొడక, గాడిద, ముండా కొడకా తిడితే స్పందించరు. ఏదో నామ మాత్రంగా కౌంటర్ ఇస్తడు.. కానీ నేను కాంగ్రెస్ విధానాలు, హామీలపై ప్రశ్నిస్తే... అడ్డగోలుగా తిట్టడమే పనిగా పెట్టుకున్నడు.. నన్ను ప్రశ్నిస్తున్న ఆ నేతను నేనడుగుతున్న.... కరీంనగర్ ప్రజలకు నువ్వు చేసిందేమిటి. నువ్వు నిజంగా ప్రజలకు మంచి చేస్తే కరీంనగర్ ప్రజలు డిపాజిట్లు రాకుండా ఎందుకు చేస్తరు? కరీంనగర్ నుండి హుస్నాబాద్ కు ఎందుకు పారిపోతరు? ఇవన్నీ నేనడుగుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలిద్దరూ ఒక్కటై నన్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నరు. పైకి రెండు పార్టీల నేతలు తిట్టుకున్నట్లు కన్పించినా... లోలోపల మాత్రం నన్ను ఓడించడమే లక్ష్యంగా కుట్రలు చేస్తున్నరని అన్నారు. దేశమంతా మోదీ గాలి వీస్తున్నందున ఆ అవకాశాన్ని కరీంనగర్ బీజేపీ కార్యకర్తలంతా వినియోగించుకోవాలి. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి అత్యధిక మెజారిటీతో బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమాదేవి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు, బొమ్మ శ్రీరాం తదితరులు హాజరయ్యారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న స్వామితో జాగ్రత్త...!

**- అభివృద్ధిపై ఓ పుస్తకమే ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశాం - మంత్రి పొన్నం ఫ్రస్టేషన్లో ఉన్నారు..అజ్ఞానిలా మాట్లాడుతున్నారు..**

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ వ్యాఖ్యలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి , పుణ్యక్షేత్రం వద్ద అసత్య వ్యాఖ్యలు చేశారని , ఆయన ఫ్రస్టేషన్ లో ఉండి రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని, నోరు ఉంది కదా అని మంత్రి పొన్నం ఏది పడితే అది మాట్లాడితే కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని, గతంలో కెసిఆర్ ఆంజనేయ స్వామి సాక్షిగా అబద్ధాలు మాట్లాడారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి మంత్రి పదవి పోయిందని, మంత్రి పొన్నం పోస్టు కూడా ఊస్ట్ అవుతుందని, కొండగట్టు అంజన్న స్వామి తో జాగ్రత్త అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అసలు కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్లో ఎంపీఅభ్యర్థి కరువైందన్నారు. అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్రస్టేషన్లో ఉండి పిచ్చిపట్టినట్లుమాట్లాడుతున్నారన్నారు. ఎంపీ బండి సంజయ్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారెంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రైతు భరోసా 15000 ఇచ్చారా..? రెండు లక్షల రుణమాఫీ చేశారా..? కౌలు రైతులకు రైతు



భరోసా అందించారా..? మహిళలకు రూ .2500 అకౌంట్లో వేశారా..? 4000 రూపాయల పింఛన్లు అమలు చేశారా..? అని ఆమె ప్రశ్నించారు. ఇవన్నీ కూడా ఆరోగ్యారంటీల్లో భాగమేనని, వంద రోజుల్లో ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ దాదాపు 12 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేయించారని, వాటికి సంబంధించిన వివరాలతో ఓ పుస్తకాన్ని ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ పుస్తకాన్ని చదివితే బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. మంత్రి పొన్నంకు పుస్తకాన్ని పోస్టులో పంపిస్తామని, కళ్ళు సరిగా కనకబడకపోతే కళ్లద్దాలు పెట్టుకుని చదవాలని, లేకుంటే సహాయకులతో చదివించుకుంటే బండి సంజయ్ అభివృద్ధి పనులవిషయం అర్థమవుతుందన్నారు. మంత్రి హెూదాలో ఉన్న పొన్నం ప్రభాకర్ ఎంపీ బండి సంజయ్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు కానీ, అక్రమాల్లో, అవినీతిలో కూరుకుపోయిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను, కేటీఆర్ ను, లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితపై విషయాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. మంత్రి పొన్నం కు, కేటీఆర్ కు మధ్య బంధం ఉందనే కారణం తో మాట్లాడడం లేదనిప్రతి ఒక్కరుఅనుకుంటున్నారన్నారు. మంత్రి పొన్నం పనికిమాలిన రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై , అభివృద్ధి పనులపై దృష్టి పెడితే మంచిదని ఆమెఈ సందర్భంగా అన్నారు. మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ, బండ రమణారెడ్డి ,మామిడి రమేష్ , అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు పండగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ముస్లిం సెంటర్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సోహెల్,ఉపాధ్యక్షులు మహమ్మద్ షాకీర్,సెక్రటరీ ముజాహిద్,ముస్తాక్ అహ్మద్, మున్ను,జైనులబుద్దిన్ నబి సాబ్,హుస్సేన్,మస్జిద్ ఇమాములు ఇమాముద్దీన్,మహమ్మద్ సద్దాం హుస్సేన్,మహమ్మద్ మహబూబ్ ఆలం, ఇంతియాజ్,మోబిన్,సంసిర్,తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ వేడుకల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలను క్రమశిక్షణతో ముస్లింలు జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఫహీమ్, జామా మసీద్ అధ్యక్షులు సలీం, ఏక్ మినార్ మసీద్ అధ్యక్షులు జలాలద్దీన్ అక్బర్, ఎండి. ముజాహిద్ హుస్సేన్, కరీం, ఇంతియాజుద్దీన్, సల్మాన్ ఖాన్, నవాబ్ ఖాన్, ఎస్కే జలీల్, మక్బూల్ హుస్సేన్, అప్సర్, తౌసిఫ్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కాజీపేట శ్రీనివాస్, పుష్పలత, సునీత, అప్సర్, ఎర్ర రవీందర్, బండారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రివర్స్ వచ్చిన గ్రామ పంచాయతీ చెక్కులు

(మొదటి పేజీ తరువాయి)

జమ అయ్యి పాత బ్యాలెన్స్ యధావిధిగా చూపిస్తున్నాయి. అసలే లక్షలాది రూపాయలు నష్టపోయిన సర్పంచులకు ఇది కాస్త నష్టాన్ని చేకూరుస్తుంది. ఇక ఇప్పుడు పవర్ లో లేని సర్పంచులకు తిరిగి నిధులు చెక్కు రూపంలో కొట్టాలంటే స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంతకాలు పెట్టవలసి ఉంటుంది. గోరు మీద రోకలి పోటు అన్న చందానంగా తాజా మాజీ సర్పంచ్ ల పరిస్థితి నెలకొంది.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి

**- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సాంఘిక దురచారాలకు వ్యతిరేకంగా పోరాడి సమాజాన్ని మేల్కొలిపిన మహా త్మ జ్యోతిరావు పూలేకు భారత రత్న అవార్డును ఇవ్వాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ కోతిరాంపూర్ లో జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ 6-05-2016 రోజున నేను ఎంపీగా ఉన్న సమయంలోనే పార్లమెంట్ లో జీరో అవర్లో జ్యోతిరావు పూలేకి భారతరత్న అవార్డు ఇవ్వాలని అడగటం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ లోని సర్కస్ గ్రౌండ్ ను మహాత్మ జ్యోతిరావు పూలే గ్రౌండ్ గా నామకరణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్ సింగ్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కార్పొరేటర్ ఐయిలెందర్ యాదవ్, లింగమూర్తి, ఆది మల్లేశం, రమేష్, సంపత్, కోటేశ్వర్, వేణు, రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య మల్యాల**

మండలంలోని రామన్నపేట మల్యాల తాటిపల్లి తక్కలపల్లి ఆయా గ్రామాలలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసీదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతోప్రార్థనలు చేశారు చిన్నా పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి విద్యార్థి సంఘం



జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బిసి యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్ ధూమాల గంగారం, భోనగిరి కిషన్, ఎనగందుల మోహన్, దయ్యాల హన్మంతు, గాలిపెల్లి గంగాప్రసాద్, సంఘపు ముత్తు, కొల్లూరు సురేందర్, మాట్ల బుచ్చయ్య మాదిగ, ఎర్ర మారుతి, కొత్తూరు నర్సయ్య, నక్క గంగారాం, ముప్పారపు రామస్వామి, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, భోనగిరి లక్ష్మణ్ తదితర నాయకులు, బి.సి నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మన్నెంపల్లి కాంగ్రెస్ నాయకులు



**సూర్య తిమ్మాపూర్**

గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను మన్నెం పల్లి కాంగ్రెస్ నాయకులు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సంధర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు సుదగోని లక్ష్మీ నారాయణ గౌడ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ముగించుకొని నేడు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్న ముస్లీం సోదరులు అల్లా దీవేనలతో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం నాయకులు ముస్లీం సోదరుల ఇళ్ళల్లో ఏర్పాటు చేసిన తేనీటి విందును స్వీకరించి వారితో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్ నాయీ, మండల ఉపాధ్యక్షుడు పొట్ట శ్రీనివాస్ యాదవ్, మండల కార్యదర్శి గుంటి శ్రీనివాస్, సానగొండ ఐలయ్య,మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం. డి. జాఫర్ ముస్లిం సోదరులు ఆశ్రఫ్, ఖమ్రొద్దీన్, మహ్మద్, ఖాజామియా, అహమ్మద్ హుస్సేన్, అబ్బాస్, మునీర్,రషీద్,షరీఫ్,అస్పర్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజం ఐక్యతకు బజరంగ్ దళ్ కృషి చేయాలి

**- బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ కన్నం శంకర్**



**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండల విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా భజరంగ్ దళ్ సంయోజక్ కన్నం శంకర్ మాట్లాడుతూ అందరం కలిసి హిందూ సమాజాన్ని అన్ని పార్టీలులకు అతీతంగా ఉంటూ దేశరక్షకులుగా ముందుండి నడిపించాలని పిలుపు నిచారు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, భరతమాతను గుర్తుంచుకొని హిందూ సమాజానికి సేవకులుగా ఉంటూ , హిందూ సమాజం జరుపుకునే పం డుగలు ఉగాది, హనుమాన్ జయంతి తదితర పండుగలు చక్కగా జరుపుతూ వాటి విశిష్టతను వివారించాలని సూచించారు. హిందూ సమాజం బలోపేతం చేయడానికి భజరంగ్ దళ్ నిర్వహించే శిక్షణ తరగతులు మే18 నుండి మే25 వరకు సిద్ధిపేట లో జరుగుతాయని వీటికి ఇంటర్ , డిగ్రీ విద్యార్థులు పాల్గొని రాష్ట్ర బాధ్యులు ఇచ్చే ఉపన్యాసాలు ఆత్మరక్షణ కొరకై కర్రసాము, నాన్ సాక్ వంటివి నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు పడుకంటి క్రిష్ణా, కార్యదర్శి మొలుమూరి రమేష్, సిరిపురం శ్రీనివాస్,దండే మహేష్,దూస రామ్, చిల్ల శ్రావణ్, చిల్ల అనూష్,జిట్ట కుమార్,గాంగ్ సంపత్, పొన్నం అజేయ్,కొత్త అఖిల్, సిద్ధార్థ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థ పై ఉద్యమించాలి

**సూర్య, హుజురాబాద్**



మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తి తో కుల వ్యవస్థ పై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరు కిషోర్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో పూలే 197వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కదిరే రమేష్, కెవిపిఎస్ నాయకులు కొంగట చంద్రయ్య, రాచపల్లి శంకర్, మైస చేరాలు, రాచపల్లి లింగయ్య, చిరంజీవి, ప్రశాంత్, రవి, మహేష్, వెంకటేష్, రత్నాకర్, సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నేదురు తిరుపతి కుమార్తె నేదురు భువన మేద ఆకస్మిక మరణం చెందడంతో గురువారం వారి కుటుంబాన్ని, బిటెక్ చదువుతున్న అజయ్ ఫిట్స్‌తో మృతి చెందగా, బోర్నపల్లి లో తిప్పర్ ప్రమాదం లో మృతి చెందిన అజయ్, వర్ష, సింధుజ ల వారి వారి కుటుంబాలను మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబులు సందర్శించి పరామర్శిం చారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జ్యోతిబాపూలేకు ఘనంగా నివాళులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ విద్యానగర్‌లో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని శాతవాహన యూనివర్సిటీ ముందు గల మహాత్మా జ్యోతిబా పూలే కాంస్య విగ్రహానికి పూలమాల వేసి , ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో సిటీ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంఘం సిటీ ప్రధాన కార్యదర్శి వొడ్నాల రాజు, మిత్ర బృందం సభ్యులు సజ్జన కమలాకర్ , పోలోజు శ్రీనివాసా చారి పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జ్యోతి బాపూలె జయంతి వేడుకలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహాత్మాజ్యోతి బాపూలె జయంతి కార్యకమాన్ని తెలుగు దేశం పార్టీ పార్ల మెంట్ కర్యాలయంలో కరీం నగర్ అసెంబ్లీ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యాన నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు కళ్యాడపు ఆగయ్య, సంధబోయిన రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, బోలుమల్ల సదానందం, రోడ్డ శ్రీనివాస్, రోడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవచారి, ఇట్ట మల్లేశం, వేల్మల లక్ష్మణ్ రావు, సాధినేని ప్రభాకర్, వేముల రాజేశం, మేకల రాయమల్లు కొత్తకొండ చంద్రయ్య గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**సూర్య శంకరపట్నం**

ఆధ్యాత్మికంగాఔ ఎంతో ప్రాముఖ్యత కలిగిన రం జాన్ మాసం గత నెల మొదటి వారంలో ప్రార ంభమై ఉపవాస దీక్షలు దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలు మహమ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల ప్రవచనాలతో నెల రోజులుగా సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్త మయం వరకు నీరు, ఆహారం కనీసం ఉమ్మి కూడా మింగకుండ వయసుతో తారతమ్యం లేకుండా చిన్న పెద్ద ముసలి వారు సైతం భక్తిశ్రద్ధలతో కఠిన దీక్షను చేసిన ముస్లిం సోదరులకు బుధవారం చంద్రవంక దర్శనంతో మాసం ముగిసింది. గురువారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను మండలంలోని ము స్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు మండల కేంద్రం కేశవపట్నం గ్రామం లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ పర్వదినం సందర్భంగా పండుగ గొప్పతనం, సమాజంలో మనిషి జీవనవిధానం, ప్రార్థనల సారాంశం, ముస్లింలు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై ప్రార్థనల అనంతరం మతపెద్దలు వివరించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి

**సూర్య తిమ్మాపూర్**

జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (DHPS) జిల్లా ప్రధాన కార్యదర్శి బొయిని తిరుపతి ఆద్వర్యంలో పూలే జయంతి వేడుకలు విర్వహించడం జరిగింది. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనిలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతతరం నాయకులు మాట్లాడుతూ మన దేశంలో కుల నిర్మూలన కొరకు,అంటరాని తనాన్ని రూపుమాపుటకై కృషిచేశారు. పూలే అంబేద్కర్ స్పూర్తితో ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హిందూ మతోన్మాద బిజెపిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి లక్ష్మన్,రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మంద సుదర్శన్, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి శంకర్, జిల్లా కార్యదర్శి బోయిని తిరుపతి,అలువాల అనీల్,అలువాల కుమార్, రమేష్, రాజు,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మ జ్యోతిరావుపూలే198వ జయంతిలో హెచ్ ఆర్ పి యం జిల్లా కార్యదర్శి మొగిలిసతీష్ పాల్గొన్నారు. గురువారం కరీంనగర్ లోని కోతి రాంపూర్‌లో పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక విప్లవ క్రాంతి ఉద్యమం నిరుపేద బతుకుల్లో చైతన్యం నింపిన మహనీయుడు కాంతి వీరుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని అన్నారు.

# డంపు యార్డు ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వేసవి కాలం ఎండల తీవ్రతతో నగర శివారులోని డంప్ యార్డు లో మంటలు చెలరేగి విపరీతమైన పొగతో కూడిన కాలుష్యం రావడం వల్ల పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు, సమీపంలో ఉన్నటువంటి రాజీవ్ రహదారిలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు గురువారం పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, నడిపెల్లి అశోక్ రావు, మల్లికార్జున రాజేందర్, కట్ల సతీష్ డంపు యార్డును సందర్శించడం జరిగింది. మంటలు చెలరేగడం వలన కలుగుతున్న ఇబ్బందులకు గల కారణాలను పరిశీలించిన నాయకులు సమస్య తీవ్రతను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లైన్ లో మాట్లాడడం జరిగింది. సమస్య పరిష్కారం విశ్లేషణ జరిపి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. మంటలు విస్తరించకుండా, వస్తున్న పొగ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ గారిని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగుల దిలీప్, రేకొండ సందీప్, రోల సతీష్, కొండ హరీష్, కట్కం కృష్ణ, కంకణాల అనిల్ కుమార్, గోపి, అరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

**- ముస్లింలకు పలువురి శుభాకాంక్షలు.**

**సూర్య మెట్‌పల్లి**





డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్ ఇబ్రహీంపట్నం లలో ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్ లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ముస్లింలకు ప్రముఖులు పండగ శుభాకాంక్షలు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు, కొమిరెడ్డి కరమ్ చంద్, విజయ్ ఆజాద్, కొమిరెడ్డి లింగారెడ్డి, బీఎస్పీ నాయకులు పుప్పాల లింబాద్రి, తెలంగాణ జన సమితి నాయకులు కంతి మోహన్ రెడ్డి పలువురు కౌన్సిలర్ లు,ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింల అభివృద్ధికి సంక్షేమ పథకాలు. టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని. టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మర్కజి ఇంతజామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష, పాత్రికేయుడు మహ్మద్ అజీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఖుతుబోద్దిన్ నివాసానికి వెల్లి పండగ సంబరాలలో పాల్గొన్నారు.మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కూన గోవర్దన్, రుత్త నారాయణ, మొగిలే రాజేందర్ తదితరులు ఉన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రం కోసం భూమి చదును చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో గురువారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్తానిక రైతుల తోటి వారు ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సంధర్భంగా స్థానిక రైతులు వడ్ల కొనుగోలు కేంద్రానికి శాశ్వత0 గా స్థలం లేక ఇబ్బంది పడుతున్నము అని శాశ్వత స్థలం కోసం ఏర్పాట్లు చేయాలనీ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను రైతులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అదికారుల తొ మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని శాశ్వత స్థలం కోసం పంపుహౌస్ వద్ద ఉన్న భూమి ని చదును చేసి రైతులకు మేలు జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పిసిసి కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, ముత్యం శంకర్, ఐలయ్య, స్తానిక రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలపూర్‌లో యువకుని ఆత్మహత్య

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి విశ్వతేజ (22 ) బుధవారం రాత్రి 8 గంటల సమయంలో ఫ్యాన్‌ఉకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. కాగా మృతునికి నాలుగు నెలల క్రితమే వివాహం జరిగింది. రెండు నెలల క్రితమే మృతుని తండ్రి గంగాధర్ అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. యువకుని తల్లి మారంపెల్లి చిన్న లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య మల్లాపూర్**



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మండల బీసి సంక్షేమ సంఘ అధ్యక్షుడు సిరిపురం రాజేష్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎలక్షన్ లో బీసీలకు పెద్ద ఎత్తున అన్ని పార్టీలు సీట్లు కేటాయించి బీసీల నినాదంతో ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముస్కెరి సురేందర్, పుప్పాల మహేష్, పట్టణ అధ్యక్షులు లవంగ శివ, కిషోర్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాలలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**సూర్య - కథలాపూర్**

మండలంలోనీ సిరికొండలో గురువారం ముస్లింలు పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సిరికొండ ఈద్గా మైదానంలో ముస్లింలు సామూహిక ప్రార్ధనలు చేసిన ఆనంతరం ఎం డీ రేహాన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రమైనదని శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా, జమున, తహజీబ్ కు రంజాన్ పర్వదినం ఓ ప్రతీక అని అన్నారు.ఆనంతరం ఒకరికొకరు ఆత్మీయంగా ఆలయ్ బులాయ్ చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమాలలో అజీమ్, అలీ,ముజీన్, పాషా,ముఖీడ్, రాహుఫ్ తదితరులు ఉన్నారు.

## పెర్కపల్లిలో శక్తి వందన్ అభియాన్

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల అర్బన్ మండలం పెర్కపల్లి లో బిజెపి ఆధ్వర్యంలో గురువారం శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి బీడీ కార్మిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబార్ కళావతి, అర్బన్ మండల ఇన్చార్జ్ జున్ను రాజేందర్, బూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, మోహన్,నరేష్ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య మల్లాపూర్**



మండలంలోని గుండంపెల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ జాతర మహోత్సవంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా పాడి పంటలు బాగుండాలని స్వామి వారికి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి చంద్రశేఖర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, తోట్ల శంకర్, నాయకులు మామిడి లక్ష్మారెడ్డి, అంతడుపుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోనిసి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెన్న విశ్వనాథం,రాస భూమయ్య, చింతకింది శంకర్, పాతర్ల విజయ్, పేట భాస్కర్, రాచకొండ పెద్ద దేవయ్య, ముల్క ప్రసాద్,కొక్కుల గంగాధర్,సుతారి రాములు, తుకారం,శోభన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో రంజాన్‌ను ముస్లిం సోదరులు గురువారం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. జగిత్యాల పట్టణంలో ఈద్గా, ఖిలా మసీదు, జమా మసీదులో రంజన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. భారీగా తరలి వచ్చిన ముస్లింలతో సందడి నెలకొంది. ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి, బండ శంకర్, గిరి నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఆయా మసీదుల వద్ద జరిగిన ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తన 41 సంవత్సరాలు రాజకీయ జీవితంలో కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**- ఈద్గా లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల**

**సూర్య వెల్గటూర్**



రంజాన్ (ఈదు -ఉల్ - ఫితర్) పార్వదినాన్ని పుంస్కరించుకొని ఉమ్మడి మండలంలో ముస్లిం సోదరులు గురువారం ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. కులామతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఉమ్మడి వెల్గటూర్ మండలం లోని గుల్లకోట , జగదేవుపేట,పాతగూడూర్, అంబారిపేట, శాఖపూర్ గ్రామల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శాఖపూర్ లోని ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ ప్రార్థన లో మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ భారస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, రఫీ, ఫకీరోద్దీన్, అనీఫ్, అల్లీ, రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హఫీజ్, తాజ్, ప్యార్ మియా, నజీర్, బాబర్, సాదిక్ మరియు ఉమ్మడి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

జిల్లా కేంద్రంలో గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా ఆవరణలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలయ్ బలయ్ తీసుకొని, పండుగ శు భాకాంక్షలు తెలిపిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని



పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, భూషణ వెన సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, తాండూరు శ్రీమాన్, ఉప్పు రాజు, ఎరుకల రమేష్, పైడ రవి, బొడ్డు పల్లి శ్రీనివాస్, దోడ్డుపల్లి జగదీష్, ఆరే సంతోష్, ఆర్కుటి సంతోష్, రమేష్, కొమ్ము శ్రీనివాస్, గన్నమనేని తిరుపతి రావు, సర్వర్, దేవరకొండ రాజు, అమీరిశెట్టి సతీష్, రవి, గంగుల వెంక టేష్, నీల సజయ్, అస్లాం, నదీం, అబ్బు , మైనా రిటీ మత పెద్దలు, ముస్లిం సోదరులు, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



మంథని పట్టణంలోనీ రాజా గృహా లో ముస్లిం సోదరులకు రంజాన్ పండు గను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపు కోవాలని పిలుపు నిచ్చారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిద ర్శనం అన్నారు. రంజాన్ మాసం సంద ర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ,దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని ఆయన అన్నారు.



## ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతోపాటు మడిపల్లిలో పవిత్ర రంజాన్ వేడుకలను మదీనా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద మండలంలోని ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ వేడుకల్లో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, పులి ఇంద్రకరణ్ రెడ్డి, మాదాసి సతీష్, అడిగొప్పుల రాణి మోహన్,అల్లం దేవేందర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదిన మన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు గోరేమియా, ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం, ఎండి సజ్జు ,కదిర్, తాజ్ మహమ్మద్, తాజ్, హుస్సేన్, హైమద్,మునిర్ నాయకులు శివరామకృష్ణ ,సబ్బని రాయమల్లు, తాండ్రసురేష్, పాల రాజేశం, ఆషాడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరై జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. సమాజంలో అనేక ఇబ్బందులకు గురైన నిమ్నజాతులను మేల్కొల్పి వారి హక్కుల సాధనకు కృషిచేసిన మహాత్ముడు పూలే అన్నారు. నేటి యువత పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి, నాయకులు ఆడేపు రాజు, ఎండి మునీర్ ,మాదాసి సతీష్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, సబ్బని రాజమల్లు, శివరామకృష్ణ , గుడ్ల సంపత్, పింగిలి మల్లారెడ్డి, తాండ్ర సురేష్,గరిగంటి ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్-2 తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం...

**- సిఅండ్ఎండికి వినతి పత్రం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాజాపూర్ గ్రామస్థులు గురువారం సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కి వినతి పత్రం అందచేశారు. సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ను రాజాపూర్ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కల్సి ఇబ్బందులను తెలియచేసారు. రాజాపూర్ గ్రామానికి ఉపరితల గని కూతవేటు దూరంలో ఉన్నదని, ఉపరితల గని లో నిర్వహించే బ్లాస్టింగుల వల్ల దుమ్ము,ధూళి ఇళ్లలోకి చేరి అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని తెలియచేసారు. గ్రామంలో ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం జరగడమే కాకుండా సింగరేణి సంస్థ లో ఉపయోగించే భారీ వాహనాల శబ్దాలతో గ్రామ ప్రజలు



నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టి కి గ్రామం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీసుకువెళ్లగా సీఎండిని కలిసి నేరుగా తమ ఇబ్బందులను చెప్పేందుకు అవకాశం కల్పించారన్నారు. ఇదిలా ఉండగా గ్రామం ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, ఇది చాలదన్నట్లు సింగరేణి సంస్థ మరోసారి 88.20 ఎకరాల భూసేకరణకై నోటిఫికేషన్ జారీ చేసిందని, దాని వల్ల గ్రామం భవిష్యత్తు లో పెను ప్రమాదానికి లోనుకానున్నదని భావించి రైతులు, గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నారని తెలిపారు. ఒకవేళ భూసేకరణ అనివార్యమైన పక్షంలో తమ భూములతో పాటుగా తమ గ్రామంలో గృహాలను సైతం పూర్తి స్థాయిలో సేకరించి తమకు పునరావాసం కల్పించాలన్నారు. తమ సమస్యలను నేరుగా విన్న సీఎండీ బలరాం స్పందిస్తూ తాను సింగరేణి జీఎం మరియు ఇతర సింగరేణి ఎస్టేట్ అధికారులతో కలిసి రాజాపూర్ గ్రామం గురించి చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, పౌర సమాచార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగం రాజయ్య, నాయకులు పుల్లెల కొమురయ్య, కలవేన శ్రీకాంత్, పుల్లెల సతీష్, మాటేటి రవి,పాశం కొమురయ్య,ఛోటేమియా, నూనేటి రమేష్, కన్నూరి లింగయ్య, పర్వతాలు, నూనేటి లింగయ్య, కాదాసి రమేశ్, రైతులు ఉగ్గె రాజబాబు, పుల్లెల సదానందం పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

స్థానిక జెండా చౌరస్తాలో బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, పెద్దపల్లి మున్సిపల్ 18 వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అలాగే పూలమాల, పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజనుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. 1827 లో జన్మించిన ఆయన బాల్యంలోనే సమాజ సేవకు తన జీవితాన్ని కేటాయించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం అప్పుడున్న రుగ్మతలకు, కులాల వారీగా అణచివేత ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. ఆ కాలంలో మహిళలపై అహంకార,



ఆధిపత్య ధోరణి ఉండేదని అన్నారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కావాలి తప్ప, చదువుకు పనికిరారనే ధోరణికి వ్యతిరేకంగా తను, తన భార్య సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆడవాళ్లు చదువుకుంటేనే దేశం, సమాజం బాగుపడుతుందని, పూనేలో 32 విద్యాసంస్థలు స్థాపించి, మహిళల్లో చైతన్యం నింపి, సమాజంలో ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. మహాత్మా గాంధీ కంటే ముందే జ్యోతిరావు పూలేకు మహాత్మా అనే బిరుదు వచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకొని మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను, బహుజన వాదాన్ని ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రమేష్ మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జెండా చౌరస్తాలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువు అయిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లిలో బీసీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, కొలిపాక సంపత్, కొలిపాక చిరంజీవి, గౌడ సంఘం అధ్యక్షులు తూడూరి చంద్రమౌళి, పద్మశాలి సంఘం నాయకులు వేముల రాజేశం, పిట్ట శ్రీను, రజక సంఘం నాయకులు రాజేశం, యాదవ సంఘం నాయకులు రాజం రాజయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, నాయకులు బి. శ్రీకాంత్, పి. సునీల్, పి. యశ్వంత్, బి. సాయి కృష్ణ, హరినాథ్, డి. వంశీ, ఆర్. కార్తీక్, సాయిరాం, ఆర్. రామచంద్రం, టి. సిద్ధు, పి. శ్రీకర్, ఆద ర్శ్, జి. అభిరామ్, కే. ఆదిత్య పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఏటీఎం దొంగ అరెస్ట్

## - 60 వేల నగదు, కంటైనర్ స్వాధీనం - ఏసీపీ శ్రీనివాస్

**సూర్య, హుజూరాబాద్**

గత నెల 18న హుజూరాబాద్ కోర్టు పరిసర ప్రాంతాల్లోని ఏటీఎం ను ధ్వంసం చేసి డబ్బులు ఎత్తుకెళ్లిన వారిలో ఒకరిని అరెస్టు చేసినట్లు హుజూరాబాద్ ఏసిపి శ్రీనివాస్ తెలిపారు. వారి వద్ద నుండి 60 వేల రూపాయల నగదును, ఒక కంటైనర్‌ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. గురువారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి18 వ తేదీన హుజూరాబాద్ కోర్టు ఆవరణలో ఉన్న ఎస్.బి.ఐ ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో నుండి 8.64 లక్షల రూపాయలను దొంగిలించారని తెలిపారు. బ్యాంకు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దొంగలను పట్టుకోడానికి నాలుగు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సిసి ఫుటేజ్ ఆధారంగా నిరంతరం పోలీస్ టీమ్ లు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట,



హైదరాబాద్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో పరిశోధన చేసి ఒక అవగాహనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. సీసీ ఫుటేజ్ లో లభ్యమైన ఆధారాన్ని బట్టి ఈనెల 10వ తేదీన కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో సిసి ఫుటేజ్ లో కనిపించిన వ్యక్తి మాదిరిగా ఉండడంతో హర్యానాకు చెందిన ముషారఫ్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనను విచారించగా తప్పు ఒప్పుకొని తన సోదరుడు సపత్, ఢిల్లీకి చెందిన ఆప్తాబ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన సాజిద్, హర్యానాకు చెందిన ఫరీద్ లతో కలిసి ఈ పని చేసినట్లు తెలిపారు. రాజస్థాన్ కు చెందిన తారీఫ్ రోడ్ వేస్ కు చెందిన కంటైనర్ తో ఈ దొంగతనాలు చేసే వాళ్ళని తెలిపారు. గురువారం ముషారఫ్ ను అరెస్టు చేసి అతని వద్ద నుండి 60 వేల నగదును కంటైనర్ (ఆర్జె 11 జీబీ 7370) ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పరారీలో ఉన్న మిగతా వారి కోసం అన్వేషణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**పోలీస్ టీంకు ఏసిపి ప్రశంసలు....**

ఏటీఎం దొంగలను పట్టుకునేందుకు సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా తీవ్రంగా శ్రమించిన పోలీస్ టీములను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్, ఎస్ఐ సాంబయ్య గౌడ్, రాజేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మొగిళి, కానిస్టేబుళ్లు అవినాష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విజ్ఞాన జ్యోతి - మహాత్మ జ్యోతిరావ్ పూలె

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రెండువేల ఏండ్ల నుండి అనగారిన వర్గాల ప్రజలను పట్టిపీడిస్తున్న మను వాద గులాంగిరిని రూపుమాపి, సమాజాన్ని మార్చాలనే తన ఆశయం కేవలం విద్య ద్వారానే సాధ్య మవుతుందని నమ్మి, ఆధునిక భారత దేశ చరిత్రలో అనగారిన వర్గాలకు విద్యా వ్యాప్తి కోసం ఆజన్మాంతం ఆదిపత్య వర్గాలతో అక్షర యుద్ధం చేసిన అలుపెరుగని అక్షర యోధుడు, సామాజిక సంఘసంస్కర్త, సామాజిక తత్వ వేత్త, మహనీయుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు.

## డాక్టర్ శ్రీనివాస్ కు ఘన సన్మానం

**సూర్య, హుజూరాబాద్:(7)**



క్లినికల్ కార్డియాలజీ ఫెలో షిప్ పూర్తి చేసిన హుజూరాబాద్ కు చెందిన డాక్టర్ పోతరాజు శ్రీనివాస్ ను గురువారం హుజూరాబాద్ పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీస రమేష్, బండి రమేష్, అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, భారత ప్రభాకర్, భారత రజనీకాంత్, ముక్కెర కనకయ్య, పోతరాజు వీరయ్య, ఉగ్గె పరమేశ్వర్, మీస తిరుమలేష్, పోతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే 197వ జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



గురువారం వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే భారతదేశంలో నెలకొని ఉన్న సామాజిక రుగ్మతలను, అసమానతలను రూపుమాపటం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, సమసమాజ నిర్మాణం కోసం, మహిళల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నేటి తరం వారికి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన రాజ్ కుమార్, వొడ్డేపల్లి రాజ్ గోపాల్, అందె కుమార్, బూర ప్రభాకర్, దుబాసి మల్లేష్, మారముళ్ళ సాగర్, బుసమల్ల సాయి, మారముళ్ళ కిరణ్, మారముళ్ళ ప్రభు, కలువల సదాశివారెడ్డి, తాళ్లపల్లి సురేష్, నలుబాల కుమారస్వామి, జీడి రాజు, బుర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిబా పూలే

**- పూలే యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో పూలే యునైటెడ్ ఫోరం జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూలే యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఈసమాజంలో శూద్రులకు అతి శూద్రులకు, స్త్రీలకు కనీస గౌరవం మానవ హక్కులు తెలియకుండా పోయాయని గుర్తించి వీరంతా జ్ఞానాన్ని చైతన్యాన్ని పొందాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని నమ్మి ముఖ్యంగా మహిళలకు కూడ చదువు చెప్పాలంటే మహిళా ఉపాధ్యాయురాలు కావాలి కాని చదువురాని తన భార్య సావిత్రీబాయి కి చదువు నేర్పి ఆమె ద్వారా మహిళాలకు విద్యార్థులకు చదువు చెప్పించి భారత దేశ సామాజిక బహుజన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు విద్యావకాశాలు కల్పించిన మొట్టమొదటి విద్యా సంఘసంస్కర్త జ్యోతి రావ్ పూలే అని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ ఫోరం జిల్లా కన్వీనర్ వరాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా బీసీ యునైటెడ్ ఫోరం నాయకులు కాలర్ సత్తన్న, భారత జాగృతి నాయకురాలు గందె కల్పన, కురుమ సంఘం జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్రె పావని, గౌడ్ సంఘం రాష్ట్ర కన్వీనర్ పూదరి రాజేశ్వరి, బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోషిని, బిసి సంఘం జిల్లా నాయకులు రవీంద్ర చారి, తెలంగాణ రచయిత సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త అనీల్ కుమార్, జీవికె కిషన్, కందుల చంద్రయ్య గౌడ్, తూల భాస్కర్ రావు, శ్రీరాముల రమేష్, గర్శకుర్తి విద్యాసాగర్, రాగుల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు, మామిడాల పల్లి, హిమ్మత్ నగర్ తదితర గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు నీల కుమారస్వామి, చిన్నాల ఐలయ్య యాదవ్ లు రంజాన్ వేడుకలకు హాజరై మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో, క్రమశిక్షణతో, నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన జ్యోతి రావు పూలే

**- సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వతంత్ర భారతానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న గొప్ప సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) కరీంనగర్ నగరకార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని గణేష్ నగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బోనగిరి మహేందర్, బ్రాహ్మణ పెల్లి యుగంధర్, బూడిద సదాశివ, నాయకులు న్యాలపట్లరాజు, కనకం నరేష్, వెంకటేష్, రాజు, సందీప్ రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కఠిన దీక్షలు ముస్లిం సోదరులతోనే సాధ్యం

**- వోడితల ప్రణవ్**

**సూర్య జమ్మికుంట**



ప్రపంచ దేశాలలో ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆలిం గనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరుల ందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఇందులో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతోత్సవ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావు పూలే చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రా లపై జ్ఞానాన్ని సంపాదించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి అరవింద్ ,బత్తుల భూమయ్య ,సముద్రాల అంజయ్య,సం బోజి రాజేశం, కల్లేపల్లి రత్నం, గాదం రాజమల్లయ్య ,కడారి రాజలింగం, కడారి శంకర్, తోడేటి రత్నం, తోడేటి డేవిడ్, కల్లేపల్లి కనకయ్య, సీపెల్లి గంగయ్య, కొంకటి సందీప్, లింగాల ప్రశాంత్, కల్లెపెల్లి శ్రీనివాస్, కళ్లెం నవీన్ గారు,కొత్తూరి శ్రీనివాస్, దీకొండ హరీష్, కల్లెపెల్లి అనిల్ ,పెద్దెల్లి అనిల్ ,మాచర్ల కోటి, పెద్దెల్లి జగదీష్, అనుమండ్ల శేఖర్, ముద్దసాని బస్వయ్య పాల్గొన్నారు.

## దళిత జాతి సంక్షేమం బీజేపీ కే సాధ్యం

**సూర్య తిమ్మాపూర్**



దళితుల యొక్క సంక్షేమం బీజేపీకే సాధ్యమవుతుందని కరీంనగర్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడిబాల్‌రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మానకొండూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో తిమ్మాపూర్ మండల కేంద్రంలో దళిత మోర్చా నాయ కులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితులకు చేస్తున్న వివిధ రకాలను గ్రామాల్లో వివరించాలని దళిత మోర్చా నాయకులకు తెలిపారు. దళితులకు లేనిపోని ఆశలు చూపించినటువంటి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత ద్రోహులుగా మారిపోయారని అన్నారు ఏప్రిల్ నెలలో మానకొం దూర్ కేంద్రంలో దళిత సమ్మేళనం నిర్వహించనున్నామని, ఇట్టి కార్యక్రమా నికి జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షులు లాల్ శింగ్ ఆర్యాతో పాటుగా, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ హాజరువుతారు తెలిపారు. కరీంనగర్ ఎంపీగా అత్యధిక మెజారిటీతో బండి సంజయ్ ను గెలుపుంచుకోవాలని అలాగే దళితు లంతా ఐక్యమత్యం తో మోదీ ని మూడవ సారి ప్రధాన మంత్రి చేసే విదంగా కృషి చేయాలనిలని కోరారు. ఈ కార్యక్రమం ఎస్సీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పులుమల్ల ప్రసాద్, తిమ్మాపూర్ అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, శంకరపట్నం మండల అధ్యక్షులు కనకం సాగర్, జిల్లా నాయకులు జంగ జైపాల్, వేంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు బా పులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

**సూర్య వేములవాడ టౌన్**

జ్యోతిరావు బాపులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దామని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు బాపులే జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.. వారు మాట్లాడుతూ నేటి యువ తరం ఆ మహనీయుని ఆలోచనలు, ఆశయాలు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు... జ్యోతిరావు బాపులే ఆనాటి కాలంలోనే అణచివేతకు గురవుతున్న వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అని అన్నారు.. ఆ కాలంలోనే మారుతున్న ప్రపంచానికి,దేశానికి అనుగుణంగా ఉండేందుకు, అణిచివేత నుండి బయటకు రావాలంటే చదువు ఒక్కటే తోడ్పాటు అందిస్తుందని చదువు యొక్క ప్రాముఖ్యతను అనేక మందికి తెలుపుతూ ఎంతోమందిని ఉన్నతమైన మార్గంలో వెళ్లేందుకు ఒక దారి చూపిన గొప్ప విద్యావేత్త అని అన్నారు.. మహాత్మ జ్యోతిరావు బాపులే సతీమణి సావిత్రి బాయి పూలే మన దేశంలో మొట్టమొదటి భారతీయ సంఘ



సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. వారు సమాజంలోని అట్టడుగు కులాల అభివృద్ధికి తోడ్పడు అందించారని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తూ వారు ఉన్నతమైన చదువులు చదివేందుకు వీలుగా ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు.. వెనుకబడిన తరగతుల వారు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవాలని, వారు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆనాడు రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణల ద్వారా ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మహిళలకు అవకాశం కల్పించారని,18 సంవత్సరాల వారికి ఓటు హక్కు ప్రభుత్వాన్ని ఎన్నుకునే బాధ్యత ఇచ్చారని గుర్తు చేశారు.. రానున్న రోజుల్లో మహనీయుల జయంతి,వర్ధంతి ఉత్సవాలు జరుపుకునేందుకు వీలుగా,ఈ తరానికి వారి సేవలు తెలిసేలా, వారిని మార్గదర్శిగా తీసుకొని జీవితంలో ముందుకు పోయేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అన్నారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, గంటల ప్రకాష్, పుల్కం రాజు, వస్తాదు కృష్ణ,నాగుల మహేష్, ముకుంద రెడ్డి, బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదాం. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గద్దెదించుదాం

**- 197 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి - ఎరవెల్లి నాగరాజు కేవీపీస్ జిల్లా కార్యదర్శి**

**సూర్య వేములవాడ టౌన్**

మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేములవాడ సీఐటీయూ ఆఫీస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పూలే చిత్రపటానికి పూలమాలవేసి కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పులే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ బిజెపిలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యో ప్రమాదం ఉందని అన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 నాటికి 50 వేల 900 లకు పెరిగాయని అన్నారు దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికా రంలోఉన్న రాష్ట్రంలో



దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందనిఅన్నారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయ కులు ఎగమాంటి ఎల్లారెడ్డి, గురం అశోక్, ఐద్వ జిల్లా కార్యదర్శి జవ్వాజి విమలక్క, వ్యసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముక్తికాంత అశోక్, కేవీపీస్ నాయకులు బాబు, శ్రీకాంత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులంటే ఇంత చులకననా!

**సూర్య చందుర్తి**

రైతులంటే ఇంత చులకననా దేశానికి వెన్నుముక రైతు అన్న పదానికి విరుద్ధంగా చందుర్తి మండల కేంద్రంలోని నాయకుల నుండి మొదలు కొంటే పోలీస్ అధికారుల వరకు మాట్లాడుతూ రైతులను చులకన చేస్తున్నారని చందుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు తమలో తాము ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ఐదారు సంవత్సరాల క్రితము అప్పటి ఎమ్మెల్యే రమేష్ బాబు మండల కేంద్రంలో అనుబంధ మార్కెట్ను ఏర్పాటు చేయా లని దానికి సంబంధించిన స్థలమును కేటాయిం చాలని అప్పటి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోక మార్కెట్ యార్డుకు స్థలాన్ని కేటాయించకపోవడంతో రైతులు



పండించిన ధాన్యాన్ని ఆరబోయటానికి స్థలం లేక రైతులు రోడ్డుపైనే ధాన్యాన్ని పోసి నానా ఇబ్బందులు పడుతున్నప్పటికీ నాయకులు గానీ అధికారులు గానీ పట్టించుకోకపోవడం కాకుండా రైతులు రోడ్ల పైన వడ్లు పోయడమేందని పొలాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి కానీ రోడ్లపైకి రావడం ఏంటని ఎగతాళి మాటలు మాట్లాడుతూ రైతులను చిన్నచూపు చూస్తున్నారని పోలీస్ అధికా రులు సైతం రైతులనే తప్పుపడుతూ పొలాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని అమ్ముకోవాలని రోడ్లపై ధాన్యాన్ని పోస్తే కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని పొలాల వద్ద ఆరబెట్టుకుంటే ధాన్యాన్ని తీసుకుపోవడానికి బన్ను రావాలని కొనుగోలు కేంద్రాల వాళ్లు అంటున్నారని ఎటు చేసి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని వరి కోతలు మొదలై నెల కావస్తున్నా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక అధికారులు సొసైటి పాలకవర్గాల వారు ఎలక్షన్ కోడ్ కుంటి సాకు చెపుతూ మిల్లర్లు ఒప్పుకో వడం లేదని మాట దాటేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము రైతుల ఇబ్బంది లను తొలగిస్తే బాగుంటుందని అన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గజభింకార్ రాజన్న, కుంబాల మల్లారెడ్డిలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, ఆదర్శ ప్రాయుడని, సామజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే దేశంలో అంటరానితనం, కుల నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని భావించిన వ్యక్తి పూలే అని అన్నారు. స్త్రీలు విద్యావం తులు కావాలని భావించి దేశంలోనే తొలి బాలిక పాఠశాలను స్థాపించారు. సత్య శోధక మండలిని ఏర్పాటు చేసి ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకై నిలిచారన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండలో ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. తడగొండలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.రంజాన్ పండుగను పురస్కరించుకుని చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్ద చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు

**సూర్య వేములవాడ టౌన్**



ఈరోజు బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనై జేషన్ ఆధ్వర్యంలో భారత దేశ మొదటి సంఘ సంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి 197వ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని వారి ఆఫీసులో జ్యోతిరావు పూలే గారికి చిత్రపటానికి పూల మాల వేసి వారి సామాజిక ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు, ఈ సంద ర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య వర్గాలు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించకుండా బానిసలుగా చేసుకుంటున్నారు అనే విషయాన్ని గ్రహించిన పూలే గారు బడుగు బలహీన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించడం కోసం అహర్నిశలు శ్రమించారు అని గుర్తు చేస్తూ, నేటికీ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి నేటితరం యువత పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్కె సాగర్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు కుమారి అనిల్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు నేదురి రాజకుమార్, సందెల నరేష్, సింగారపు ప్రశాంత్, మహంకాళి బాబు, సిర్రం వేణు, నేదురి శ్రీకాంత్, కుమ్మరి దీపక్, నేదురి వంశీ తదితరులు పాల్గొన్నారు

## చందుర్తిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానికప్రెస్ క్లబ్ ఆవరణలో గురువారం రోజున జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ నాయకులు గంగాధర్ లక్ష్మీరాజం జగన్ శంకర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

## - పట్టించుకోని అధికారులు రోగాల బారిన పడుతున్న ప్రజలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలో పలు గ్రామాలలో మురుగునీటి కాలువలను గ్రామపంచాయతీ సిబ్బంది తీయక కోరుకునేటి కాలువలు చెత్తాచెదారంతో నిండి మురుగునీరు రోడ్డుపై చేరడంతో దుర్వాసనతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు జనవరి మాసంతో గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ఫిబ్రవరి మాసము నుండి రాష్ట్రంలో అధికార పాలన ప్రారంభించినప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో గ్రామాలలో వీధులన్నీ చెత్తాచెదారంతో నిండి పిచ్చి మొక్కలతో వాడవాడలో రోజురోజుకీ పారిశుద్ధ్యం లోపిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికార పాలనపై మండిపడుతున్నారు గ్రామాలలో ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ వారు కార్యాలయాలకు పరిమితమై ఉండడంతో గ్రామాల్లో కార్యదర్శుల హవా కొనసాగుతుంది అని ప్రజలు ఆరోపిస్తున్నారు అధికారుల పరిశీలన లోపంతో గ్రామపంచాయతీ సిబ్బంది సరిగా పనిచేయక పంచాయతీ కార్యాలయానికే పరిమితం అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు మండల కేంద్రంలో కొన్ని వీధులలో వీధిలైట్లు సరిగా పనిచేయక అంధకారంలో పడిపోయాయని ఇట్టి విషయాన్ని స్థానిక కార్యదర్శికి చెప్పిన కరెంటు స్తంభాలు ఎక్కే వాళ్ళు లేరని మాట దాటేస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు మురుగునీటి కాలువలకు సమీపంలో ఉన్న ప్రజలు దుర్వాసనకు దోమల విస్తరణతో రోగాల బారిన పడుతున్నారని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు అధికారపాలన ఎప్పుడు పోతుందో పాలకవర్గ పాలన ఎప్పుడు వస్తుందో ప్రజల ఇబ్బందులు ఎప్పుడు తొలుగుతాయోఅని పలు గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.





## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

**సూర్య వేములవాడ టౌన్**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొ న్నారు. ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్ధనల అనంతరం, ముస్లిం సోదరులను ఆత్మీయ అలింగణం చేసుకొని రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు లోక కళ్యాణ ఆర్థం అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసం ఉండి సమాజంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటారని అన్నారు.. నెల రోజుల ఉపవాస దీక్షలో అనేక సత్ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొ న్నారు. సకాలంలో వర్షాలు పడి రాష్ట్రమంతా సుభిక్షంగా ఉంటూ ప్రజలు పాడి పంటలతో సుఖసంతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.. రంజాన్ పర్వదినం శాంతి ప్రేమ దయ సౌభ్రతుత్వ గుణాలను పంచుతుందన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో మీ ముందుకు వచ్చి మీ మద్దతు కోరిన సందర్భంలో మీరు నాపై నమ్మకం ఉంచి నా గెలు పులో భాగస్వామ్యం అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నాను అన్నారు. ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మన లౌకిక దేశంలో అన్ని మతాల అన్ని కులాల అన్ని వర్గాల సమానం అన్నారు.. వేములవాడ పట్టణంలో జరిగే పండుగలు అన్ని కూడా మత సామ్రాస్యానికి ప్రత్యేకంగా నిలిచేలా హిందూ ముస్లిం భాయి భాయి అనేలా నిర్వహి ంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మత పెద్దలు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ప్రభుత్వం తూతూమంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుంది

### - కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య మల్యాల**

వరికోతలు ప్రారంభమైనధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరిన కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్అన్నారు. గురువారంమాల్యాల మండల కేంద్రంలో వరిధాన్యం కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు క్వింటాలుకు ?500ల భోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పిందనిఇప్పుడు కొనుగోళ్లు చేస్తే రైతులకు భోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే భోనస్ దేవుడెరుగు కానీ...కనీస మద్దతు ధర దక్కడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారుగ్రామాల్లో రైతులు వరిధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసినప్పటికి ఎప్పుడు కొంటారో తెలియక దళారులకు ?1800ల ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని. రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఇప్పటి వరకు ధాన్యం తరలించడానికి ఎందుకు మిల్లులు అలాట్ మెంట్ చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు కొనుగోళ్లు ఆలస్యం చేస్తే రైతులు విధిలేని పరిస్థితులల్లో దళారులకు అమ్ముకుని నష్టపోతారని...వెంటనే కొనుగోలు కేంద్రాలన ప్రారంబించాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు ఇస్తామన్న ?500ల భోనస్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీసి రాంమో హన్ రావు, మాజీ ఎంపీపీ మిట్టపల్లి విమల సుదర్శన్, పోతారం సింగిల్ విండో చైర్మన్ సాగర్ రావు నూక పల్లి సింగల్ వండో చైర్మన్ మధుసూదన్ రావుబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి సుభాన్ రామడుగు పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వేంకటేశ్వర రావు, బిఆర్ఎస్ నాయకులు పొన్నం మల్లేశం గౌడ్ జనగం శేఖర్ ఎండి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశలను కొనసాగిద్దాం

## -దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని ఆయన ఆశయాలను ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇక్కడి మార్కండేయ కాలనీ ప్రధాన ముఖద్వారం వద్ద గల పులే విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జోతిరావ్‌కు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని



ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసిందని వివరించారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆనాడే ఉద్యమాలు లేవదీసినట్లు చెప్పారు. పూలే ఆశయ సాధనకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలువ లింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, కార్పొరేటర్లు, మహంకాళి స్వామి బొంతల రాజేష్, ముస్తఫా, కొలిపాక సుజాత, కల్వల శిరీష సంజీవ్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## -అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మంది రంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధిం చిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబాపూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని, సమాజంలో ఉన్న దురాచా రాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధి కారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యో గులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞం

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం లో బ్రహ్మ విద్యాశ్రమంలో లోక కళ్యాణార్థం గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన శ్రీరామ తారక నామ మహామంత్ర జపకోటి యజ్ఞం పారిశ్రామికవేత్త, గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తణుకు ఓంకారం, భవాని శంకర ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు పాలడుగుల బాబన్నల ఆధ్వర్యంలో గురువారం శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాముల వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహాత్ములు, పూజ్య పాదులు శ్రీ శ్రీ శ్రీ అపంగానందగిరి స్వామి, జగదీశ్వర నందగిరి స్వామి, చిదానంద గిరి స్వామి వార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొదటగా గణపతి పూజ, నవగ్రహ,



శ్రీరామచంద్ర ఆవాహన స్థాపిత దేవతా పూజలు, శ్రీ మద్భగవద్గీత పారాయణం,జప మంత్రం పఠించే వారి గోత్ర నామాలతో జప పత్రాల పూజలు జరిగాయి. అనంతరం శ్రీరామ తారక నామ మహామంత్ర యజ్ఞము నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహా మంత్రాన్ని జపించిన ఐదుగురిని శ్రీ శ్రీ పరిపూర్ణానంద గిరి స్వామి శాలువా కప్పి సన్మానించారు. నేడు శ్రీరామ తారక నామ మహామంత్ర జత యజ్ఞము, హెూమము, శ్రీరామ సహస్రనామార్చన, పూర్ణా హుతి, మహాత్ముల ప్రవచనం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, మండలంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్గురు పరమాత్మ కృపకు పాత్రుడు కావాలని నిర్వాహకులు తణుకు ఓంకారం, అడుగుల బాబన్నలు కోరారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొను భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవాపరులు పారిశ్రామికవేత్తలు తణుకు ప్రభాకర్, సత్యనారాయణ, కుమారస్వామిలు, మర్యాల మహేంద కర్మకొండ రాజయ్య, మండల ఉపాధ్యక్షులు మోత్కూరు సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ గుర్రం రామస్వామి, తనకు శ్రీనివాస్ పుర ప్రముఖులు తదితరులతో పాటుగా గ్రామ ప్రజలు ఇతర గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే కు ఘనంగా నివాళులు అర్పించిన బీసీ అఖిలపక్ష నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ని పురస్కరించుకొని బీసీ సంఘాల అఖిలపక్ష నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే 198 జయంతి కార్యక్రమానికి సీనియర్ బీసీ నాయకుడు కేశిపెద్ది శ్రీధర్ రాజ్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటపల్లి మురళి కార్యదర్శులు పెంట శ్రీనివాస్ , కాయతోజి బ్రహ్మాచారి , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి యస్ ఆనంద్, అధికార ప్రతినిధి పోశాల రవికుమార్ గౌడ్, రవీంద్ర చారి, బీసీ సీనియర్ నాయకులు వరాల నరేందర్, కుబుస ఆదర్శ్, పోకల విజయ్ , శ్రీనివాస్, ప్రసాద్ మరియు బీసీ అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## పూలే ఆశయా సాధనకు కృషి చేస్తాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా పురస్కరించుకొని నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయం తో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం శాతవాహన యూనివర్సిటీ వద్ద జిల్లా, పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ, పురుమళ్ళ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ తో కలిసి జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు రప్పించడంతోపాటు పూలే సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,వైద్యుల అంజన్ కుమార్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్ ,మల్యాల సుజిత్ కుమార్, పురం రాజేశం, పంజాల స్వామి గౌడ్ ,గుండాటి శ్రీనివాస్ ,ముల్కల ప్రవీణ్, జనగామ సతీష్ రావు, దన్నా సింగ్ , రామిడి రాజిరెడ్డి, విక్టర్ ,కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్ ,గంగుల దిలీప్, మామిడి అనిల్ కుమార్, మంద మహేష్ ,కొండా హరీష్ ,అంతగిరి వినయ్, నెల్లి నరేష్ ,పోరండ్ల రమేష్, మామిడి సత్యనారాయణ రెడ్డి ,శ్రీరాముల రమేష్ ,పర్వత మల్లేశం ,మాదాసి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, స్వప్నశ్రీ ,మాలోపు మహాలక్ష్మి ,వెన్ నెంబర్ రజిత రెడ్డి, గడప అజయ్, కీర్తి కుమార్, మెతుకు కాంతయ్య ,బుర్ర హరీష్ గౌడ్ ,బొమ్మ ఈశ్వర్ గౌడ్ ,గడ్డ శ్రీరాములు ,నాగుల శివ, నాగుల సతీష్, పెదగారి తిరుపతి, జీలకర్ర రమేష్ ,రంగా లావణ్య, బోనాల మురళి ,నూనె గోపాల్ రెడ్డి, దామోదర్, నాగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగించాలి



**సూర్య, హుజురాబాద్**

సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను మనమంతా కొనసా గించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే భారతదేశంలో నెలకొని ఉన్న సామాజిక రుగ్మతలను, అసమానతలను రూపుమాపటం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, సమసమాజ నిర్మాణం కోసం, మహిళల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి నేటి తరం వారికి ఆదర్శంగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ ఖాలీక్ హుస్సేన్, బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, నాయకులు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, సొల్లు బాబు, ఎర్రబొజ్జు నారాయణ, ఎర్ర రాజ్ కుమార్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, వేముల పుష్పలత, సొల్లు సునీత, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తులసి లక్ష్మి మూర్తి, భీమోజు సదానందం, మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజ0 తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, జమదగ్ని, రుద్రారపు రామచంద్రం, తునికి సమ్మయ్య, బొరగాల సారయ్య, ఎర్ర మొగిళి, తునికి వసంత్, సందేల వెంకన్న, మోరే సతీష్, కనకం వెంకటస్వామి, ఎర్ర రాజు, మిడిదొడ్డి సంపత్, కండె తిరుపతి, రామ్ రాజేశ్వర్, రామ్ సారయ్య, సిరికొండ సమ్మయ్య, బొరగాల సమ్మయ్య, చల్లూరి రఘు, చారి, శాలపల్లి లో వేల్పుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో మండల బిసి సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ధీన జన బాంధవుడనీ అన్నారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, సమసమాజ స్థాపణలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు. సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడని, ఆయన ఆలోచనలు లక్షలాదిమందికి స్ఫూర్తి దాయకమని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో దొప్పల జలంధర్, కాశీవత్తుల లక్ష్మీరాజం, లింగారావు, కలిగోట రాజం, గాంధారి శ్రీనివాస్,బొంగు సత్యనారాయణ గౌడ్, తెడ్డు శేఖర్, అనంతరెడ్డి, నారాయణ గౌడ్, నర్సయ్య, నవీన్, వెలిచాల మధు, దివ్వి రాజు, న్యావనంది శ్రీనివాస్,తిరుపతి గౌడ్,ప్రేమ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి బషీర్, ఎండి లాల్ మహమ్మద్, ఆధ్వర్యంలో అత్యంత పవిత్రమైన రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి బషీర్ మాట్లాడుతూ ఈ మాసంలో పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భావం జరిగినందున ముస్లిం-మైనార్టీ ప్రజలు అత్యంత పవిత్రమైనదిగా భావించి నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి నెలవంక దర్శనమియ్యడంతో రంజాన్ ఈద్ ను జరుపుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అభి మొహమ్మద్ ఆఫ్సర్ అంజాద్ హాజి తోడేటి బాలింగ్ గౌడ్ జాడి రాజేశం పొట్లపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బడిలో.. ఉపాధ్యాయులు గ్రామాల్లో

**- ప్రభుత్వ బడిని మైమరిపిస్తున్న ప్రైవేటు యాజమాన్యం**

**సూర్య మల్లాపూర్**



విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే ప్రైవేటు పాఠశాల యాజ మాన్యాలు గ్రామాల్లో గాలాలు వేస్తున్నాయి. మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజ మాన్యం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకముందే గ్రామాల్లో ప్రచారం మొదలు పెట్టారు. ప్రభుత్వ పాఠశాల బోధనను హేళన చేస్తూ హంగులు దిద్దుకుంటున్న ప్రైవేటు పాఠశాల పేరుతో ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపణలు వున్నాయి. విద్యార్థులను పాఠశాల గోడలకు పరిమితం చేసి పాఠశాల కు ఆర్థిక లాభం చేకూర్చే దిశగా ఉపాధ్యాయులను ప్రచారాలకు తిరగాలంటు చేస్తున్న యాజమాన్య ఒత్తిల్లు అంతాఇంతా కాదు. ఈ విషయం ఆనోట ఈనోట కాస్త రచ్చకెక్కింది. సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలలపై కన్నేసి వుంచాలని కచ్చితమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**- జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్**

**సూర్య జగిత్యాల**



అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాల యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయం తిని పురస్కరిం చుకుని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలు గా, అన్నిరకాలుగా అణచివేతకు గురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం పెట్టాలనే ఆలోచన కవితకు రావడం గొప్ప విషయం అన్నారు. కవిత అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకై చేసిన పోరటంపై ఇప్పటి పాలకులు స్పందించకపోవడం చాల బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం స్పందించి బీసీల్లోని 112 కులాల హక్కుల కొరకు అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు చేసేంత వరకు కవిత చేస్తున్న ఉద్యమంలో బీసీలమంతా ఏకమై వారి వెంటే నడుస్తామన్నారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం,పేద, అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణ నందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రఘువరణ్ జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య -కోరుట్ల**





కోరుట్ల పట్టణముతో పాటు పరిసర గ్రామాల ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గా వద్ద గురువారం ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. పలువురు మత బోధకులు మాట్లాడుతూ మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ అని మత సామరస్యానికి, సుహృద్భావానికి, దాతృత్వానికి ప్రతీ క అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుకని అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నాం అన్నారు. ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు ఇరు పార్టీల నాయకులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# బహిరంగ చర్చకు రాని పిరికి పందలు భారాస, భాజపా నేతలు

**- గోగూరి మహిపాల్ రెడ్డి పిసిసి కార్యవర్గ సభ్యులు**

**సూర్య కొడిమ్యాల**



అభివృద్ధి పైన చర్చకు రమ్మంటే రాని దద్దమ్మలు భాజపా, భారాస నేతలు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పైన అవాకులు చేవాకులు పేల్చడం విడ్డురం అని గురువారం రోజు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పిసిసి కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో కీలకపాత్ర వహించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి హెూదా లో కొండగట్టు అంజన్న దర్శనం చేసుకొని ప్రచారం ప్రారంభించిన నేపథ్యంలో బిజెపి నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ మీద చేసిన వాఖ్యలను ఖండించారు. గత 5 సంవత్సరాలనుండి ఎంపి గా ఉండి బండి సంజయ్ కొడిమ్యాల మండలానికి చేసిన అభివృద్ధి పైన తెచ్చిన నిధుల పైన శ్వేతపాత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశా రు. ఇదే పొన్నం ప్రభాకర్ ఎంపి గా ఉన్నపుడు కొడిమ్యాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్, కస్తూరిబా స్కూల్, జూనియర్ కళాశాల, సబ్ స్టేషన్, జిల్లా స్థాయిలో జెఎన్ టియు శాశాల, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టారని ఇలా చెప్పుకొదగ్గ అభివృద్ధి పనులు బండి సంజయ్ కానీ, వినోద్ కుమార్ కానీ ఎంత అభివృద్ధి చేశారో కనీసం ఇలావేల్పు అయిన నల్లగొండ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామీ అని చెప్పుకొనే బండి సంజయ్ ఒక్కరూపాయి అయిన కేటాయించని వ్యక్తి బండి సంజయ్ కి హిందువు అని చెప్పుకొనే అర్హత లేదని ఇలా చర్చకు రాని దద్దమ్మలు పొన్నం పదవి పోతుందని పిచ్చి పిచ్చి వాఖ్యలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరాని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, బండి లక్ష్మిరాజం,రాజమల్లు, గంగయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రాఘవరెడ్డి, సురేందర్ రెడ్డి,దోమకొండ నర్సయ్య, కంచర్ల రవి, మర్రిపల్లి శంకర్, గుగ్గిళ్ల తిరుపతి, పిడుగు లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చొక్కాల నాగా ర్జున్, నరకుల్ల సాయి,కవ్వం మధు,చిట్యాల పల్లి కళ్యాణ్, రంజిత్, ఎన్ఎస్ యుఐ నాయకులు రాపర్తి వంశీ,సన్నీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపూలే అందరికీ ఆదర్శప్రాయుడు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రావణి**

**సూర్య,రాయికల్**



మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే జయం తి వేడుకలు రాయికల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పూలమాల వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘ సంస్కర్త, సమకాలిన సామాజిక రుగ్మతలు, కులవివక్ష, పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి, బాలికల విద్య,స్త్రీ హక్కులు,వితంతు పునర్వివాహానికి కృషిచేసిన మహనీయుడు అని ఆమె అన్నారు.బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం, సాధికారతకు పరితపించిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ శ్రీ జ్యోతిరావు గోవిందరావు పూలే అని,వారి భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అని,విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి,జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, నాయకులు కడార్ల శ్రీనివాస్,సామల సతీష్,బన్న సంజీవ్,సింగని సతీష్,మల్లారెడ్డి,పటేల్ రామన్న,తోకల శంకర్,శ్రీ గద్ది సుమన్,అందే శంకర్, రామకృష్ణ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగిరి, కమాన్ పూర్ లో పూలేకు ఘన నివాళులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో మహాత్మా జ్యోతిభా పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్, ఐఎన్టియుసి ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, పన్నూర్ ఎంపిటిసి కొప్పుల గణపతి, రామగిరి బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండె పోషం, నాయకులు ఉడుత శంకర్, మోత్కూర్ నవీన్ గౌడ్, మడ్డి రాజకుమార్,పి శ్రీనివాస్ చారి,తాళ్లపల్లి నారాయణ, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్, నియోజకవర్గ కోశాధికారి పులిపాక బొంద్యాలు, రామగిరి మండల అధ్యక్షుడు రేణుకుంట్ల మల్లేశ్, రొంపికుంట సెక్టార్ అధ్యక్షుడు గజ్జల సురేష్, బీఎస్పీ నాయకులు రాయమల్లు శ్రీను, బీసీ సంక్షేమ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు నూనె రాజేశం ఆధ్వర్యంలో కార్యక్రమంలో బీసీ నాయకులు చిట్టెవేన రాజేశం, గుర్రాల పెద్దలు, దొంతరవేన మల్లయ్య, చిట్టి మల్లయ్య, గిరెవేన సమ్మయ్య, పర్సవేని సమ్మయ్య, కలెవేన సంపత్, సొప్పరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన మహానీయుడు పూలే.

**- కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**





**సూర్య మెట్పల్లి**

కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడి బడుగు బలహీన వర్గాల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చదువుతున్న కాలంలోనే కుల వ్యవస్థ కోసం పోరాటం చేసిన యోధుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి, జక్కం బాబు,గాజ రాజారెడ్డి, ముదిరాజ్ సంఘం సభ్యులు తోకల రాజేశ్వర్,రాంబాబు అంజయ్య ,చిన్నయ్య ,నరసయ్య, శేఖర్, నేమురి లక్ష్మణ్ ,జక్కం రమేష్, పెద్ద భూమయ్య , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూలే విగ్రహానికి ధర్మపురి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణ రావు, మాజీ సర్పంచ్ లు కోమిరెడ్డి లింగ రెడ్డి, పూదరి నర్సగౌడ్, జెట్టి లింగం లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, చరణ్ సింగ్, రాజా గోపాల్, గంగోని బాలయ్య, ఖమ్మం నాగరాజు, బైరీ నర్సయ్య, బద్దం రాజా రెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్ మాసం' అని, అత్యంత కఠినమైన ఉపవాస దీక్ష అనంతరం ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా జరుపుకునే రంజాన్ పండుగ వేడుకల్లో తాను పాల్గొనడం సంతోషంగా ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని పలు మసీదులు, ఈద్గాల వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనార్టీ కుటుంబ సభ్యులు నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చరిత్రలో లిఖించి పోయే విధంగా తనను భారీ విజయాన్ని అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా, వారి అభ్యున్నతికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈద్గా, మసీదుల అభివృద్ధికి, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు షాదీ ఖానా నిర్మించడంతోపాటు, ఘుసుల్ ఖానా-ఏ-మయ్యత్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెల రోజులుగా పవిత్ర దీక్షతో ఉపవాసం చేపట్టి నేడు పండగ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులకు, వారి కుటుంబాలకు ఆ అల్లా కృప (దువా) ఉంటుందని, నిండు నూరేళ్లు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా సుఖవంతమైన జీవనాన్ని గడపాలని కోరుకున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**- కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్లు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ, మాజీ మంత్రి, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలం లోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్లు కాంగ్రెస్ లో చేరగా,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి జీవన్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాగా బిఆర్ఎస్ పార్టీ నుండి మండలంలోని చింతలూరు గ్రామ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచ్ ప్రభాకర్,వడ్డే లింగపూర్ సర్పంచ్ పాలకుర్తి రవి,వడ్డెర కాలనీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ నరసయ్య,కొత్తపేట సర్పంచ్ బత్తిని రాజేశం గౌడ్,మూట పెల్లి సర్పంచ్ బెక్కం తిరుపతి, కురుమ పల్లె సర్పంచ్ మ్యాకల సుమలత రాజమల్లు, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి రవీందర్రావు,ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య ఓదెల**



మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కొలనూర్ గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్య అవకాశం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బైరి రవి ,దొడ్డ శంకర్, సాతూరి అనిల్, జిదుల పాపయ్య, మాటేటి గణేష్, పల్లె ప్రశాంత్, సాతూరి నరేష్, వినయ్, నరసయ్య, మాటూరు దిలీప్, గాజుల శివశంకర్, గట్టు రాము, తుమ్మల అనిల్, రామస్వామి ,జిదుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలే అందరికీ ఆదర్శం

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మహిళలు చదువుకు దూరంగా ఉన్న రోజుల్లో పూలే తన ఉద్యమ స్ఫూర్తితో పాఠశాలలు నెలకొల్పి మహిళలకు విద్యాభ్యాస నేర్పిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.పూలే అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,మహిళా అధ్యక్షురాలు కామిని వనిత, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,పిసిసి సభ్యుడు నాగుల సత్యనారాయణ గౌడ,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,రాగుల జగన్,వైద్య శివప్రసాద్,కోడం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను గుర్తించిన సిఈఐఆర్ పోర్టల్

**-రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ కి చెందిన జంగిలి ఆశ్రిత పోగొట్టు కున్న సెల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ గుర్తించిందని రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ తెలిపారు. ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జంగిలి ఆశ్రిత తన సెల్ ఫోన్ (వివో) దాదాపు 15 రోజుల క్రితం పోయిందని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసారని, వారి యొక్క మొబైల్ ఫోన్ ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ బాధితుడిని పిలిచి పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సిఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందజేయగలరని ఎస్సై కాత్రేపు సందీప్ కుమార్ తెలిపారు.

# మహానీయులను అవమానపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే

**- రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నరు. - మహానీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించిన జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197 వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహానీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం అంటేనే మహానీయుల మాసంగా పిలుస్తున్నామని అన్నార . ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి మహానీయులు జన్మించారని వీరంతా సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహానీయులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. మహానీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియ జేసేలా మహా నీయుల స్ఫూర్తిదీక్షను తీసుకున్నానన్నారు. మహానీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషులం అనే



విషయాన్ని మరిచి పోతున్నామని, చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు. ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిబాపూలే చరిత్రన అద్యాయనం చేసి గురువుగా స్వీకరించారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలతో రాజ్యాంగంలో విద్యను హక్కుగా చేశారన్నారు. మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా బానిసలుగా ఉండటానికి కారణం పూలే, అంబేద్కర్ చరిత్రలు తెలియక పోవడమేనన్నారు. దీని వల్ల 3 ఓట్లు ఉన్న ఒకే కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. నాకు కుర్చీలు, అధి కారం ముఖ్యం కాదని, మంథని నియోజకవర్గంలో అధికంగాఉన్నజాతులకు రాజ్యాధికారం తీసుకురావాలన్నదే నా లక్ష్యమన్నారు. మహాత్మాపూలేను అవ మానిం చడంతో పాటు బాబా అంబేద్కర్, కొమురంభీం మహానీయుల విగ్రహాలను పెట్టకుండా పోలీస్టేషన్‌లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు. అధికారులు శాశ్వతంగా ఒకే ఊరిలో ఉద్యోగం చేయరని. ఉద్యోగం మాత్రమే శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని పట్టించు కోకుండా ఇలా వ్యవహరించడం సరికాదని ఇదిసమాజానికి గొడ్డలి పెట్టు లాంటిదనీ, తమకు కూడా రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముంబైలో ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్వగృహమైన రాజగృహాన్ని సందర్శించేందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీగా సంజయ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలి



**సూర్య - కథలాపూర్**

కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు గా బిజెపి బలపరచిన అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి కోరారు. గురు వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చి అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, 6 గ్యారెంటీలతో మేనిఫెస్టో విడుదల చేసి అనేక పథకాలను నిర్వీర్యం చేసిందని అన్నారు. మన వేములవాడ ఎమ్మెల్యే గా గెలిచిన ఆది శ్రీనివాస్ కలిగోట సూరమ్మ ప్రాజెక్టు ని గెలిచిన వెంటనే పనులు చేపడుతమని చెప్పి ఇంక పనులు ప్రారంభం కాలేదని అన్నారు. సిరికొండ - తక్కళ్ళపల్లి వాగు వంతెన నిర్మాణం మధ్య లో అర్ధతరంగా ఆగిపోయిందని, వర్షాకాలం వస్తుందని వంతెన నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో మండల ప్రజలకు తెలుపాలని అన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు, తెడ్డు మహేష్, భూమేష్, ప్రమోద్, సాయి ఉన్నారు.

## మేడారం సమ్మక్క మొక్కులు చెల్లించుకున్న మంథని మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ నూతన కౌన్సిల్ పాలక వర్గం సభ్యులు మొక్కులో భాగంగా మహి మాన్విత శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి జంపన్న వాగుతోపాటు సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజుల గద్దెలను దర్శించి మొక్కులను తీర్చుకొని,దేవాలయ పూజారులుఇచ్చిన ఆశీర్వచనం అందుకొని అమ్మవారి శేష వస్త్రం మరియు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి మరియు పాలక వర్గ సభ్యులతో పాటు మంథని సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్ర మోహన్, తదితరులతో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద చేసిన దోపిడి అంతా బయటికి వస్తుంది

**- ఇందులో అక్రమార్కులందరికీ తగిన శిక్ష పడుతుంది**

**- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే**

**సూర్య మంథని 05**



కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేసిన దోపిడి అంతా త్వరలోనే బయటికి వస్తుందని ఇందులో అక్రమాలకు పాల్పడిన వారందరికీ తగిన శిక్ష పడుతుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే, ఎంపీపీ కొండ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐయిలి ప్రసాద్‌లు అన్నారు. గురువారంలో మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తనపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారని, తాను అక్రమాలు చేస్తే ఎందుకు రుజువు చేయడం లేదని మాట్లాడరన్నారు. త్వరలో ఆయన చేసిన అవినీతి,అక్రమాలు బయటికి వస్తాయని , పుట్ట మధూకర్ నన్ను ఎప్పుడు జైలు పంపుతారా అని వేచి చూస్తున్నట్లుగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలన్నింటిని బయటికి తీసుకు వచ్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలు లాంటి మేడిగడ్డ, అన్నారం, సిరిపురం బ్యారేజీల నిర్మాణం లోపాలపై, భూసేకరణ సక్రమంగా జరిగిందా, ప్రాజెక్టు కట్టింది నీళ్ల కోసమా..లేక ఇసుక కోసమా అనే విషయాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డు పెట్టుకొని అవినీతికి పాల్పడిన కేసీఆర్ నుంచి పుట్ట మధూకర్ వరకు అందరికీ శిక్ష పడుతుంద న్నారు. పుట్ట మధూకర్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని, దాడులు చేశారన్నారు. వీటన్నింటికి తప్పకుండా శిక్ష అనుభవిస్తారన్నారు. పుట్ట మధూకర్‌ను ప్రజలు గమనించారు కాబట్టే గత ఎన్నికల్లో 18వేల ఓట్లు, తాజాగా జరిగిన ఎన్నికల్లో 32వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉచిత కరెంట్,మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ అమలు చేశామన్నారు. మా నాయకుడు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాన రహదారులు అద్దంలా మెరుస్తున్నాయన్నారు. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలలో ముస్లిం సోదరులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్ పూర్ మండలాల్లో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసం ప్రారంభం నుండి 30 రోజులపాటు ఉపవాసదీక్షను ముస్లిం సోదరులు బుధవారం శవ్వాల్ నెలవంక కనిపించడంతో రంజాన్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి మండల కేంద్రంలోని ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు వెళ్లి నమాజ్ చేశారు. అనంత చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసుకొని ఆత్మీయులకు బంధుమిత్రులకు పంపిణీ చేశారు . అలాగే పండుగ విశిష్టత గురించి మత గురువు షోయబ్ ఆలం ముస్లిం సోదరులకు వివరించారు. ఈ వేడుకల్లో భారీగా ముస్లింలు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల మధ్య రంజాన్ వేడుక

**- మాజీ మంత్రి , బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఆనందోత్సహాల మధ్య జరుపుకోవాలని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరిమనోహర్ రెడ్డి లు అన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నాజ్మిన్ సుల్తానా - మోబిన్, మహిళా నాయకురాలు దాసరి ఉష,పట్టణాధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ లు పస్తేమ్ హనుమంతు, శ్రీధర్, బెక్కం ప్రశాంత్,నాయకులు సలెంద్ర రాములు యువకులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

## రైతుల భూములకు నష్టపరిహారాన్ని చెల్లించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తమ భూములకు పరిహారం చెల్లించిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని పెద్దూరు గ్రామానికి చెందిన రైతులు నిరసన వ్యక్తం చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు బైపాస్ లో గల మెడికల్ కళాశాల ప్రక్కన నిరుపేదల భూములు సుమారు 36 ఎకరాల 30 గుంటల స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని అక్కడ మాత శిశు ఆసుపత్రి నిర్మాణానికి పూనుకోగా తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న పరిహారం చెల్లించిన తర్వాతే నిర్మాణం మొదలు పెట్టాలని రైతులు పనులను అడ్డుకున్నారు.ప్రతి ఎకరానికి 1000 గజాల స్థలాన్ని రైతులకు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని హామీ మేరకు తమకు భూమి కేటాయించిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని స్థానిక కౌన్సిలర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లో చెన్నమనేని కమలాకర్ రావు,ఆకునూరి బాలరాజు,రెడ్యా నాయక్, లింగంపల్లి సత్యనారాయణ లు ఉన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలమ్ ,రామంచ ,ఇంధుర్తి, ముదిమా నిక్యం, సుందర గిరి, చిగురుమా మిడి ,మొగిలిపాలెం గ్రామాలలోని, మసీదులల్లో రంజాన్ సందర్భంగా ముస్లిం సహోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ సందేశాన్ని ముస్లిం గురువులు వారికి వివరించారు. బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో నేడు రంజాన్ వేడుకలను ముస్లిం సహోదరులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు ,బిధవారికి, దానం,చేసిన ముస్లిం సోదరులు. చిగురు మామిడి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిన్న మొలకనూరు ఉద్యమానికి నవ పేట సుందరగిరి బొమ్మనపల్లి చిగురుమామిడి ఇందుర్తి గ్రామాలలో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈద్ గల లో ఈద్-ఉల్-ఫితర్ సమాజం 6 ఎక్కువ తక్బీర్లతో అచరించారి, అనే నినాదాన్ని స్తుతించారు. ఇందుర్తిలో రంజాన్ పండుగను పురస్కరించుకొని గ్రామ శివారులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రసారం నిర్వహించారు అనంతరం ముస్లిం సోదరులు ఒక్కొక్కరు ఆలయ్ బలయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే పలు గ్రామాల్లోని ఈద్గాల్ మజీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు అనంతరం వేడుకలు జరుపుకున్నారు.

# కరాటేతో ఆత్మ విశ్వాసం ఆత్మ స్థైర్యం పెంపొందుతాయి

**- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**

**సూర్య మల్యాల**

మల్యాల ఎక్స్ రోడ్ రోడ్ లోని ఆల్ఫోర్స్ (NSV) స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ఈ విద్యా సంవత్సరం కరాటే లో శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ మరియు సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడు తూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ విద్య అని అన్ని యుద్ధ విద్యలకు కరాటే మాతృ కళ అని అన్నారు. అలాగే కరాటే నేర్చుకొని అందులో సాధించే SGFI సర్టిఫికెట్స్ ద్వారా భవిష్యత్తులో



ఉన్నత విద్య మరియు ఉన్నతమైన ఉద్యోగాలు స్పోర్ట్స్ రిజర్వే షన్ కోటాలో సాధించడానికి అవకాశం ఉంటుం దని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థు లకు కరాటే లోని మెలకువలు వాటిని సాధించే ప్రక్రియలలో క్రమశిక్షణ అలాగే సమాజంలో జరిగే విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థు లకు వివరించారు. మల్యాల ఆల్ఫోర్స్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనటమే కాకుండా పథకాలు సాధించటం అభినందనీయం అని అన్నారు. అలాగే అంతర్జా తీయ స్థాయిలో రానించాలన్నారు. ఈ కార్యక్రమా నికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ హాజరై పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు ప్రతిభా పాటవాలను పరీక్షించి అందులో ఉత్తమ ప్రతిభాపాటవాలు అత్యంత నైపుణ్యం కనబర్చిన పిల్లలకి బెల్టులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,కరాటే అసోసియే షన్ జిల్లా అధ్యక్షులు కోచ్ మద్రిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ యోధుడు జ్యోతి బాపులే

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహిళలు చదువుకుం టేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి తన భార్యకు చదువు చెప్పిన సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల బీసీ భవనంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగగా పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. హనుమాన్లు మాట్లాడుతూ స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే స్వతంత్ర భారతానికి ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడని,జన నిరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక పోరాటం చేసిన సామాజిక విప్లవ యోధుడు జ్యోతి బాపులే.విద్య లేనిది బడుగు బలహీన వర్గాలకు విద్య అందించడానికి పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతిరావు పూలే అన్నారు. నేటితరం కృషి చేయాల్సిన అవసరం ఉందని హనుమాన్లు అన్నారు. కంచర్ల రవి గౌడ్,కందుకూరి రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**- ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో గురువారం లద్నాపూర్ భూ నిర్వాసితులు నిరసన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వచ్చేదాకా సింగరేణి పనులు జరగనివ్వమని పనులను అడ్డుకున్నారు. ఓసీపీ-2 లో జరుగుతున్న పనులను వారు అడ్డుకు న్నారు. 283 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాలేదని, వారికి పూర్తి స్థాయిలో ప్యాకేజీ వచ్చేదాకా పనులు జరగనివ్వమని భీష్మించుకొని కూ ర్చున్నారు. సింగరేణి సంస్థ కావాలనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాకుండా జాప్యం చేస్తుందని ఆరోపించారు. విషయం తెలుసుకున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య యాదవ్ సంఘటన స్థలం చేరుకొని పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. అయినప్పటికీ వారు భీష్మించుకొని కూర్చున్నారు. స్థానిక ఎస్సై కట్రాప్ సందీప్ కుమార్ అక్కడికి చేరుకొని ఎలాంటి గొడవ జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**- పూలే కు ఘనంగా నివాళులు అర్పించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు**

**సూర్య మంథని**

అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించిన మహనీ యుడు జ్యోతిరావు పూలే అని మంథని విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ మల్లయ్య అన్నారు. గురువారం మంథని డివిజన్ విద్యుత్ శాఖ బి.సి మిత్రుల, అధికారుల సమ క్షంలో మహాత్మా జ్యోతీ రావ్ పూలే 197 వ జయంతి ఉత్సవాలు మంథని డివిజన్ ఆఫీసు లో నిర్వహించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో మంథని కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భార్యకు కూడా చదువు నేర్పించి ఆ కాలంలో మహిళలను, ఎందరో విద్యావంతులను చేసిన ఘనత పూలేదని కొనియాడారు. ఇంతటి గొప్ప సంఘ సంస్కర్తను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సలహాదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్ .మల్లయ్య, సామల శ్రీనివాస్, మంథని డివిజన్ సెక్రెటరీ బండారి మల్లేష్, కూనారపు నర్సింగ్, సుతారి శ్రీనివాస్, మార్గం లింగారెడ్డి, మల్లికార్జున్, వడ్లకొండ రమేష్, కామ శ్రీనివాస్ , కృష్ణమాచారి మరియు కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు బి.సి విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పూలేకు ఘనంగా నివాళులర్పించారు.

## బోయినపల్లిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులాల గోడలతో నిండిపోయిన ఆనాటి సమాజంలో తెనుగు కులంలో పుట్టిన జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అయిన ఎస్సి ఏస్టి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేక, ఆనాడు బ్రాహ్మణ సమాజానికి ఎదురునిలబడి విద్య ద్వారానే ఈ సమాజపు రూపురేఖలు సమాజంలో నెలకొన్న అసమానతలు పోగొట్టవచ్చు అని విద్యాలయాలు నెలకొల్పిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.ఆనాటి కుల తత్వ రాజకీయాలను ఎదుర్కొన్న గొప్ప మానవతావాది, అయిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గ్రామ0లోని అన్ని కుల సంఘాలఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,మేధావులు, విద్యావంతులు,గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్జీ-3 ఏపిఏ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. ఈ నెల 14 వ తేది భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించనున్న జయంతి వేడుకలలో భాగంగా రామగుండం-3 %డ% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే వేడుకల ఏర్పాట్ల పై గురువారం జిఎం కార్యాలయం నందు నిర్వహణ కమిటీ సభ్యులు, దళిత, గిరిజన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులతో ఆర్జీ-3 ఏ.పి.ఏ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఈ.ఆర్.క్లబ్ నందు డా:బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇట్టి వేడుకలకు అధికారులు, ఉద్యోగులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు పాలపర్తి ఎలీషా, సీతారామం, ఎస్వోటూ జీఎంలు గుంజపడుగు రఘుపతి, బి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధా కృష్ణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్సీ లైజన్ అధికారి జీ.శ్రావణ్ కుమార్, ఎస్టి లైజన్ అధికారి ఎల్. వినాయక్, ఐఈడీ డీజీఎం కాలెపు చంద్ర శేఖర్, సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, డివైపిఎంలు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్ ఎస్.సి, ఎస్.టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు దూప్ సింగ్, బత్తుల శంకర్, బి.కిషన్ , ఇ.శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ పోతే...సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

**- కమాన్పూర్ ఎస్.ఐ జె.రవళి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మొబైల్ ఫోన్ పోతే...సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని కమాన్పూర్ ఎస్.ఐ జె.రవళి తెలిపారు. ఎస్ఐ జె.రవళి తెలిపిన వివరాల ప్రకారం కమాన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరపల్లి కి చెందిన ఎరుకల వంశీ తన మొబైల్ ఫోన్ ను ఎక్కడో పడవేసుకుని అట్టి విషయాన్ని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించారు. బాధితునికి ఎస్ఐ జె.రవళి ఫోన్ ను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై జె.రవళి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. రూ.20 వేల విలువ గల రెడీమి సెల్ ఫోన్ ను గుర్తించి అప్పగించినందుకు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల సాధనకై ఉద్యమిద్దాం

**- బిప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్**

**సూర్య -కోరుట్ల**

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాల సాధనకై ఉద్యమిద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. కోరుట్ల సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో గురువారం జరిగిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవాల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ విద్యా వికాసం వర్ధిల్లాలని, కుల వ్యవస్థ నశించాలని సాంఘీక దురచారలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం తన జీవిత కాలం పోరాడిన మహానీయుడు జ్యోతిబా పూలే అని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేట భాస్కర్ కోరారు. సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయ అధ్యక్షులు రాస భూమయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గ్రంథాలయ గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు సుతారి రాములు,రాసకొండ పెద్ద దేవయ్య వుయ్యాల నర్సయ్య, తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, ముల్క ప్రసాద్, పాతర్ల విజయ్,చింతకింది శంకర్, వుయ్యాలశోభన్, శనిగారపు రాజేష్,కొండపత్రి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య - మానకొండూర్**



అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకు న్నారు. చిన్నా పెద్దా, బీదా ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంజాన్ నమా జులో పాల్గొన్నారు. శాంతి, సామరస్యాలకు ప్రతీకగా నిలిచే తెల్లని నూతన వస్త్రాల్లో ఈద్గా మైదానం వద్దకు ఉదయం చేరుకున్న ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందోత్సాహాలతో ఈద్ముబారక్ శుభాకాంక్షలు అందజేసుకున్నారు. ఈద్గా వద్ద స్థానిక ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ముస్లిం సోదరులకు శుభాకాం క్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ రంజాన్ అల్లాహ్‌కు ఎంతో ఇష్టమైనదని, ప్రతి ముస్లిం రంజాన్ నెలలో అత్యంత నియ మనిష్టలతో ఉపవాసదీక్ష ఆచరిస్తారన్నారు. అల్లా దయతో అన్ని మతాలవారు సోదరభావంతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీని మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రాచారి, మజీద్ అధ్యక్షులు సయ్యద్ బాషు,ఎండి ఇర్ఫాన్, ఏండి. తాజుద్దీన్, గౌస్ ఖాన్,గసికంటి సంపత్, మద్రి ఓదెలు, రామిడి తిరుపతి,జెడల రమేష్,కొత్తకొండ శంకర్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాల్లో ఎంపీపీ, జడ్పీటీసిలు

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి, సుందరగిరి గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిప్రదాతగా ఆయన కొనియాడారు. కౌశనుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అనే సుందరగిరి గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీముఖి రమేష్ అన్నారు, శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడుతూ 1900 శతాబ్దంలో కుల వ్యవస్థ మూఢనమ్మకాలు అంటరానితనము హెచ్ మీరిన రోజుల్లో జ్యోతిరావు పూలే కుల వ్యవస్థ నిర్మూలనకై మూఢనమ్మకాల నుండి ప్రజలను బయటకు తీసుకురావడానికి అనేక సామాజిక కార్యక్రమాలు చేశారని అన్నారు. కార్యక్రమాల్లో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, నిర్వాహకులు సుదగోని శ్రీనివాస్ గౌడ్, ఉల్లంపల్లి సుందరగిరి గ్రామశాఖల అధ్యక్షుల కానవేని శివకుమార్, ఎనగందుల లక్ష్మణ్, ఆకుల మల్లిఖార్జున్, గందె రాజయ్య, వంతడ్పుల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.